ప్రతి అక్షరం ప్రజాహితం

Title code: AP TEL16425.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం గురువారం 09-5-2024 సంపుటి :1 సంచిక :251 పేజీలు : 4 వెల : 5-00

## వైసీపీ ప్రభుత్వానికి
# కౌంట్ డౌన్ మొదలు





- మాఫియా వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల వైకాపా పాలన
- శాండ్ మాఫియాతో కొట్టుకుపోయిన అన్నమయ్య డ్యామ్
- జల్‌జీవన్ మిషన్‌కు సహకరించని జగన్ సర్కార్
- పులివెందులలో అరటి రైతుల కోసం క్లస్టర్స్ ఏర్పాటు
- ఎపి అభివృద్ధికి బుల్లెట్ ట్రైన్ ఇప్పిస్తాం
- కలికిరి ఎన్నికల ప్రచార సభలో మోదీ విమర్శలు

అన్నమయ్య,మే8 ఆంధ్రప్రగతి

పేదల వికాసం కోసం కాదు.. మాఫియా వికాసం లక్ష్యంగా వైసీపీ సర్కార్ పనిచేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అన్నమయ్య జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఐదేళ్లలో రైతులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తోందని.. వైసీపీ మంత్రులు గుండాగిరి చేస్తున్నారని విరుచుకుపడ్డారు. ఇక వారి ఆటలు సాగవని, వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలయ్యిందని చెప్పారు

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో తొలగని అయోమయం

**అధికారులకే అవగాహన లేదన్న వర్ల రామయ్య**





అమరావతి,మే8ఆంధ్రప్రగతి

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో ఇంకా అయోమయం నెలకొందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అక్కడ ఇక్కడ అంటూ ఓటు వినియోగించుకో కుండా ఉద్యోగులను అధికారులు ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. పోస్టల్ బ్యాలెట్‌పై చాలా మంది జిల్లా కలెక్టర్లకు, ఆర్వోలకు క్లారిటీ లేదన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులు సక్రమంగా వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత ఎలక్షన్ కమిషన్ దే అని తెలిపారు. ప్రధాని రాక నేపథ్యంలో చాలా మంది అధికారులు ఆ డ్యూటీలో పాల్గొంటున్నందున వారికి రేపు, ఎల్లుండి ఓటు వేసే అవకాశం కల్పించాలని కోరారు. బయట రాష్ట్రాల్లో విధుల్లో ఉన్న ఏపీ పోలీసులు వారి ఓటు వినియోగించు కునేందుకు పిలిపించాలని.. అలా కుదరని పక్షంలో

- మిగతా 2లో పేజీలో

## భారీ వర్షంతో బాచుపల్లిలో విషాదం

### గోడకూలిన ఘటనలో ఏడుగురు మృతి

### ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి




## ప్రజలు మార్పును కోరుకుంటున్నారు

**చంద్రబాబుతోనే ఎపికి భవిష్యత్: సోమిరెడ్డి**




## భీమిలి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసిన గంటా




# వ్యతిరేకులను నరికేయండి

## అప్పుడు మీరే సింగిల్ ప్లేయర్

### వైఎస్ భారతికి షర్మిల కౌంటర్

### మోడీ తీరుపైనా ఘాటు విమర్శలు

ఓటమి భయంతో వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి ఊరు దాటేందుకు సిద్ధమయ్యారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. దీని కోసం పాస్‌పోర్టులు కూడా సిద్ధం చేసుకున్నారన్నారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓడితే అరెస్టు తప్పదనే భయంతో అవినాష్‌రెడ్డి ఉన్నారని.. ఎంపీగా ఆయన గెలిస్తే నేరం గెలిచినట్లేనన్నారు.




## వచ్చే పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి





- బిఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్ అయినట్లే
- పార్లమెంటులో ఒక్కసీటు కూడా రాదు
- మోడీ మరోమారు గెలిస్తే..ఇక నిరంకుశ పాలనే
- మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి

# వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలు

(మొదటి పేజీ తరువాయి)

. పోలవరం ప్రాజెక్టు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాలేదని విమర్శించారు. జల్ జీవన్ మిషన్‌కు జగన్ సర్కార్ సహకరించలేదని ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. శాండ్ మాఫియాతో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిందని గుర్తు చేశారు. రాయలసీమలో అపార ఖనిజ సంపద ఉందన్నారు. పర్యాటక రంగానికి అవకాశం ఉందని ప్రధాని మోదీ వివరించారు. పులివెందులలో అరటి రైతుల కోసం క్లస్టర్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏపీకి బుల్లెట్ ట్రైన్ ఇస్తామని స్పష్టం చేశారు. గత పదేళ్లలో చేపట్టిన మంచి పనులను కాంగ్రెస్ పార్టీ రద్దు చేస్తానని చెబుతోందని ప్రధాని మోదీ గుర్తుచేశారు. రామమందిర నిర్మాణంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా వెనక్కి తీసుకుంటానని చెబుతోందని మండిపడ్డారు. రామ మందిరానికి తాళం వేస్తానని అంటుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు దేశాన్ని విభజిస్తూ మాట్లాడుతున్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం చేపట్టిన పనులతో భారతదేశానికి గల్ఫ్ దేశాల్లో గౌరవం పెరిగిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేశ్ వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు. ఆంధ్రప్రదేశ్ వికాసమే తన లక్ష్యమని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని కలికిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. అనేక ఖనిజాలు, దేవాలయాలు కలిగిన నేల రాయలసీమ.. ఈ ప్రాంతంలో చైతన్యవంతులైన యువత ఉందన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు లేవు, యువత ఉపాధి కోసం వలస వెళ్తున్నారు. ఈ పరిస్థితి మారాలంటే ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. నమ్మి అధికారంలోకి తెచ్చిన ప్రజలను వైకాపా మోసం చేసింది. ఐదేళ్లుగా ఏపీలో అభివృద్ధి లేదు. పేదల వికాసం కోసం కాదు.. మాఫియా వికాసం కోసం వైకాపా పనిచేసింది. వైకాపా ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయింది. పుంగనూరులో ఐదేళ్లుగా రౌడీ రాజ్యం నడుస్తోంది. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక అన్ని మాఫియాలకు పక్కా ట్రీట్‌మెంట్ ఇస్తాం. ప్రతీ ఇంటికి తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జలజీవన్ మిషన్‌కు వైకాపా ప్రభుత్వం సహకారం అందించలేదు. ఐదేళ్లుగా రైతులు కూడా ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వస్తే సాగునీటి ప్రాజెక్టులన్నీ త్వరితగతిన పూర్తవుతాయి. ఉపాధి కోసం వలస వెళ్లేవారిని అన్నిరకాలుగా ఆదుకుంటాం. గల్ఫ్‌కు వెళ్లే భారతీయులకు ఇప్పుడు గౌరవం పెరిగింది. ఖతార్‌లో చిక్కుకున్న భారతీయులను క్షేమంగా రప్పించాం. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఇలా జరిగేది కాదు. అధికారంలోకి వస్తే ఆర్టికల్ 370ను మళ్లీ తీసుకొస్తామని కాంగ్రెస్ చెబుతోంది. భారత్.. విభిన్న జాతుల సమూహం అని చెబుతోంది. తెల్లవాళు,, నల్లవాళ్లు అనే ఆలోచనతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. అధికారం కోసం ఆ పార్టీ దేశాన్ని విభజించి పాలించాలని చూస్తోందని మండిపడ్డారు. నంద్యాల-ఎర్రకుంట్ల రైల్వే లైన్ పనులు పూర్తయ్యాయి. కడప-బెంగళూరు మధ్య కొత్త రైల్వే లైన్ మంజూరైంది. కడప విమానాశ్రయం కొత్త టెర్మినల్ నిర్మాణంలో ఉంది. వచ్చే ఐదేళ్లలో మౌలిక సదుపాయాల పనులు మరింత విస్తరిస్తాం. రైతుల జీవితాన్ని ఎన్డీయే ప్రభుత్వం మాత్రమే మార్చగలుగుతుంది. రాయలసీమలో



ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను ప్రోత్సహిస్తాం‘ అని మోదీ హామీ ఇచ్చారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుతో పాటు చిత్తూరు, అన్నమయ్య జిల్లాల నుంచి భాజపా, తెదేపా, జనసేన కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

## భీమిలి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

విశాఖపట్నం,మే8 భీమిలి నియోజకవర్గం మేనిఫెస్టోను మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ఎట్టి పరిస్థితిలో మళ్లీ అధికారంలోకి రాకూడదని కూటమి పనిచేస్తుందన్నారు. వైసీపీని ఇంటికి పంపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. జూన్ 4న జగన్మోహన్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నారని అన్నారు. వైసీపీ పార్టీ మానిఫెస్టోలో దేనికి పొంతన లేదని... పాత మేనిఫెస్టోని కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ఇప్పుడు తాము పొత్తు పెట్టుకున్నామని వివరించారు. గత ప్రభుత్వం అన్ని విషయాల్లో విఫలమైందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి, నవరత్నాల అమలు చేస్తామని మోసం చేశారన్నారు. జగన్ నిక్కర్లు వేసుకోక ముందు నుంచి రాష్ట్రంలో టీడీపీ సంక్షేమం చేస్తోందన్నారు. భీమిలి అభివృద్ధి... ప్రత్యేక ప్రణాళికలు, సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. హౌసింగ్ టౌన్షిప్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈసీని మోదీ మేనేజ్ చేస్తున్నారని అంటూ చెబుతున్న మాట.. బొత్స మాటనా?... లేక పార్టీ మాటనా? చెప్పాలని గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

## ప్రజలు మార్పును కోరుకుంటున్నారు

నెల్లూరు,మే8ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకుంటున్నారని టిడిపి నేత, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.. ప్రజా సమస్యలు, ప్రభుత్వ బాదుడే బాదుడుపై ప్రజల అభిప్రాయాలు, అవేదన, ఆగ్రహం రాష్ట్రంలోని ప్రభుత్వ వ్యతిరేకతను చాటాయని.. ప్రతి ఇంట్లో, ప్రతి గ్రామంలో ప్రజలు మార్పును కోరుకుంటున్న తీరు స్పష్టంగా కనిపించిందని పేర్కొన్నారు. తెలుగు తమ్ముళ్లలో కసి, ప్రజల్లో తెలుగుదేశం పార్టీపై ఆసక్తి రానున్న మార్పును సూచిస్తున్నాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ఏపీ పుననిర్మాణం జరుగుతుంని చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఆ తర్వాతే రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగుల వేస్తుందన్నారు.. కానీ, జగన్ పాలనా వల్ల రాష్ట్రం అప్పులపాలైందని విమర్శించారు. అయితే, ప్రస్తుతం సీట్లు గురించి చర్చే అవసరం లేదు.. ముందు జగన్ పరిపాలనకు చమరగీతం పాడాలన్నారు.. వైసీపీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్ ఏపీని వ్యాపారం కోసం వాడుకుంటున్నారని ఆరోపించారు. సగటు ఏపీ పౌరుడు తలదించుకునే విధంగా జగన్ పరిపాలన ఉందన్నారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రను అపకీర్తిపాలు చేశారని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో సీఎం, ఎమ్మెల్యే సీట్లు కాకుండా అందరూ ఏపీ భవిష్యత్తుకోసం కలిసి రావాలని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపు నిచ్చారు.

### పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో తొలగని అయోమయం

పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలని తెలిపారు. పోలీసు నోడల్ ఆఫీసర్ ఎవరో స్పష్టంగా తెలియపరచాలన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే హోంగార్డుల జీవన ప్రమాణాలు పెంచే దిశలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైసీపీలో పాలనలో చాలా మంది పోలీసులు మానసిక క్షోభ అనుభవించారని... రేపు తాము అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితులు ఉండవన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే గౌరవ ప్రధంగా ఉద్యోగం చేసే పరిస్థితి ఉంటుందని చెప్పుకొచ్చారు. డీజీపీ మారడంతో జగన్ నోట ఓటమి మాట వస్తోందని.. ఎన్నికలు సజావుగా జరిగే అవకాశం లేదని అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఓటమిని జగన్ రెడ్డి ముందే ఒప్పుకున్నారంటూ వర్ల రామయ్య వ్యాఖ్యలు చేశారు.

## భారీ వర్షంతో బాచుపల్లిలో విషాదం

హైదరాబాద్,మే8 హైదరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. గోడకూలి ఏడుగురు కూలీలు మృతిచెందారు. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి బాచుపల్లిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో గోడ కూలింది. రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఏడు మృతదేహాలను గుర్తించి వెలికితీశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతులను తిరుపతిరావు (20), శంకర్ (22), రాజు (25), రామ్ యాదవ్ (34), గీత (32), హిమాన్ష్ (4), ఖుషిగా గుర్తించారు. బాచుపల్లిలో గోడకూలిన ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షంతో ఒక్కసారిగా గోడ కూలినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. నాలాలో రెండు మృతదేహాలు కొట్టుకురావడం కలకలం రేపింది. బేగంపేటలోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీ వద్ద ఈ మృతదేహాలను గుర్తించారు. బేగంపేట పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# వ్యతిరేకులను నరికేయండి

కడప,మే8 కడపలో వైకాపా సింగిల్ ప్లేయర్ అంటూ ఇటీవల సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతి చేసిన వ్యాఖ్యలపై షర్మిల మండిపడ్డారు. వాళ్లే అధికారంలో ఉండాలి.. వాళ్లకు వ్యతిరేకంగా ఉన్నవాళ్లందరినీ నరికేయాలి.. వాళ్లే సింగిల్ ప్లేయర్‌గా ఉండాలి.. భారతి స్ట్రాటజీ ఇదేనా? గొడ్డలితో మిగతా వాళ్లనూ నరికేయండి.. అప్పుడు మీరే సింగిల్ ప్లేయర్. ప్రజలకు ఎంపీ అందుబాటులో ఉండాలంటే నాకు ఓటెయ్యండి. మీ ఎంపీని జైలులో కలవాలంటే అవినాష్‌రెడ్డికి ఓటెయ్యండి. దేవుడు మా వైపే ఉంటాడు..
గొడ్డలితో నరికే వాళ్ల వైపు కాదు‘ అని షర్మిల వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీకి షర్మిల రేడియో గిఫ్ట్‌గా పంపారు. ఏపీ ప్రజల మన్ కీ బాత్ ఆయన వినాలని కోరారు. ఆయనకు రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదని విమర్శించారు. ఏపీ ప్రజలకు ప్రధాని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లు రాష్టాన్ని మోసం చేసి ఎన్నికల కోసం మళ్లీ కపట ప్రేమ చూపిస్తున్నారని తెలిపారు. 10 ఏళ్లలో మోదీ చేసిన మోసాలపై 10 ప్రశ్నలు సంధిస్తున్నట్లు షర్మిల చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ,తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తో పొత్తుపెట్టుని.. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డితో ఏ పొత్తు లేదన్నట్టుగా సభల్లో ఆయనను దూషిస్తున్నారని షర్మిల విమర్శించారు.
ప్రధాని మోదీగారు.. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పిచ్చోలు కాదు.. ప్రజల గుండెచప్పుడు ఒకసారి వినండి’.. అంటూ షర్మిల టేప్ రికార్డర్ ఆన్ చేశారు. మన్‌కీ బాత్‌లో మోదీ ప్రసంగిస్తుంటారని, ఈ విధంగా ఆయనకు చెబితే అర్థమవుతుందని తమకు అనిపించిందని ఆమె అన్నారు. ఏపీ మన్‌కీ బాత్ ఒకసారి ప్రధాని చెవిలో పడితే బాగుంటుందని ఆమె అన్నారు. ‘గత పదేళ్లుగా ఏపీ ప్రజలకు అన్యాయం చేశారని, కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర ప్రజల పక్షాన ప్రధాని మోదీపై పదేళ్లకుగానూ పది చార్జస్‌తో ఒక



చార్జ్ షీటు మీకు పంపిస్తున్నాం.. అది మీరు చదవండి.. మీ మీద పది అభియోగాలు ఏమున్నాయో ఒక సారి అర్థం చేసుకోండి.. ఆ చార్జ్ షీటు ప్రకారం ఏపీ ప్రజలకు లిఖితపూర్వంగా క్షమాపణ లేఖ రాసి.. రాష్ట్ర ప్రజల హక్కులన్నీ కాపాడతామని ఆఫిడవిట్ రాసిన తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో అడుగుపెట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని‘ షర్మిల అన్నారు.

## వచ్చే పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే8: వచ్చే పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడమే గాకుండా, గత పాలకుల అవినీతిపైనా పోరాడుతుందని అన్నారు. ఎన్నికల తరవాత బిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందనిఅ న్నారు. హైదరాబాద్ ప్రెస్÷-క్లబ్ఓ నిర్వహించాన మీట్ ది ప్రెస్‌లో కోమటిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. జూన్ 5 న 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందన్నారు. బీఆర్ఎస్ నుంచి నామినేషన్ వేసిన ఆరుగురు ఎంపీ అభ్యర్థులు కాంగ్రెస్‌లోకి వస్తామని తనను సంప్రదించారన్నారు. డీ లిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 సీట్లు అవుతాయన్నారు. 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని కోమటిరెడ్డి తెలిపారు. కవితను చూస్తే చాలా నవ్వొస్తోందని అన్నారు. కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుంది అనుకున్నామని.. కానీ బతుకమ్మలో బ్రాందీ బాటిల్ పెట్టుకొని తిరుగుతుందని మేం గుర్తించలేదని కోమటిరెడ్డి అన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటే శంకరమ్మకి తెలివి ఎక్కువ ఉందన్నారు. తలసాని మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని
ఫుట్ బాల్ ఆడుకుంటానన్న తలసాని మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్యాంప్ పెట్టినప్పుడు మూడు రాత్రులు తాను కనీసం రూం నుంచి కాలు బయట పెట్టలేదన్నారు. కొందరు డిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నారన్నారు. కానీ తాను మాత్రం ఎక్కడికీ వెళ్ళలేదని అన్నారు. కవిత వల్ల మన పరువు పోయిందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలువదన్నారు. జూన్ 4 తర్వాత తెలంగాణ భవన్ క్లోజ్ అవుతుందన్నారు. . కేసీఆర్ సచ్చిన పాములాంటోడన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో వచ్చేది లేదు.. సచ్చేది లేదని మంత్రి అన్నారు.

## పెన్ డ్రైవ్‌ల వెనుక ఉన్నది కుమారస్వామే

- డీకే సంచలన ఆరోపణ



బెంగళూరు: లోక్‌సభ ఎన్నికల వేళ వెలుగుచూసిన ప్రజ్వల్ రేవణ్ణ అభ్యంతకర వీడియోల వ్యవహారం ఇప్పట్లో సద్దుమణిగేలా లేదు. పెన్‌డ్రైవ్‌లో వందలాది వీడియోలు బయటపడటం, వీడియోల లీక్ వెనుక భారీ కుట్ర జరిగిందంటూ మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఆరోపణలు చేయడంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఘాటుగా స్పందించారు.పెన్ డ్రైవ్‌ల వెనుక ఉన్నది కుమారస్వామేనని, వ్యక్తుల రాజకీయ జీవితాన్ని అంతం చేయడం, బ్లాక్‌మెయిలింగ్ చేయడంలో ఆయన కింగ్ అని ఆరోపించారు.లోక్‌సభ ఎన్నికలకు ముందు అభ్యంతరకర వీడియోలున్న 25 వేల పెన్‌డ్రైవ్‌లు విడుదల చేయడం వెనుక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఉన్నారని కుమారస్వామి మంగళవారంనాడు ఆరోపించారు

## శామ్ పిట్రోడా సంచలన నిర్ణయం




న్యూఢిల్లీ: ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ శామ్ పిట్రోడా సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన పదవికి రాజీనామా చేశారు.తన సొంత సమ్మతిపై ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని, ఆయన నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వెంటనే ఆమోదించారని పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి జైరామ్ రమేష్ సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో తెలియజేశారు.శామ్ పిట్రోడా సంచలన వ్యాఖ్యలు...మాకు సంబంధం లేదన్న కాంగ్రెస్‌వారసత్వ హక్కుపై ఇటీవల శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు, తాజాగా ఒక ఇంటర్వ్యూలో దక్షిణ భారతదేశంలో ప్రజలు ఆఫ్రికన్లులా, పశ్చిమ భారతావని ప్రజలు అరబ్బులుగా, ఈస్ట్ ప్రజలు చైనీయుల్లా ఉండారంటూ చేసిన వ్యాఖ్యలు దుమారం సృష్టించాయి. ఆయన వ్యాఖ్యలపై ఇటు ప్రధానితో సహా బీజేపీనేతలు తప్పుపట్టగా, పార్టీకి పిట్రోడా వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో అనూహ్యంగా ఆయన రాజీనామా నిర్ణయం తీసుకోవడం, పార్టీ వెంటనే ఆమోదించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# భక్తి శ్రద్ధలతో చండీ సహిత సుదర్శన హెూమం.

## -హెూమంలో పాల్గొన్న బైరెడ్డి శబరి దంపతులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల 08మేఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, నంద్యాల భగవత్ సేవా సమాజ్ ల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో శ్రీ మహారాజ యోగరుద్ర పాశుపత చండీ సహిత సుదర్శనహెూమ%శీ% జరిగింది.బుధవారం నంద్యాల సంజీవనగర్ శ్రీకోదండరామాల యం ప్రాంగణంలో వేదపండితులు సుధీంద్రాచా ర్యులు, పవన్ శర్మ ల పర్యవేక్షణలో వేదపండితులు చండీ సహిత సుదర్శన హెూమం వేదొక్తంగా నిర్వహించారు.శ్రీ మహారాజ యోగరుద్ర పాశుపత చండీ సహిత సుదర్శన హెూమంలో నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి డా. బైరెడ్డి శబరి, ఆమె భర్త శివచరణ్ రెడ్డిలు అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బైరెడ్డి శబరి దంపతులకు వేదపండితులు అర్చన, అభిషేకం, కంకణధారణ, హెూమం పూజలు చేయించి పూర్ణహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు.డా. బైరెడ్డి శబరి, శివచరణ్ రెడ్డిలు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రజలతో పాటు లోక కళ్యాణం కోసం నంద్యాలలో శ్రీ మహారాజ యోగరుద్ర పాశుపత చండీ సహిత



సుదర్శన హెూమం భక్తి శ్రద్ధలతో, వేదపండితులచే నిర్వహించడం జరిగిందన్నారు.

విశేషపూజల అనంతరం రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు వెంకటరామాంజి, ప్రధాన కార్యదర్శి నగరడోన సుధీర్ శర్మ, మల్లిక, రేణుకలు బైరెడ్డి శబరి దంపతులను ఆశీర్వదించగా, బైరెడ్డి శబరి దంపతులు వేదపండితులను, భగవత్ సేవాసమాజ్ కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు.ఈ పూజల్లో రిటైర్డ్ న్యాయమూర్తి శివప్రసాద్, గాజులపల్లి రవినాథరావు, భరధ్వాజ శర్మ, రావినూతల దుర్గాప్రసాద్, బాలమురళికృష్ణ, మనోహర్ శర్మ, అనుపూరు స్గాయి శర్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికి ఒంటిమిట్ట శ్రీసీతా రాముల వారి తలంబ్రాలు, అక్షింతలు అందజేసారు. భక్తులకు తీర్థప్రసాదం, అన్నదానం చేశారు.

# టీడీపీని వీడి వైసీపలో చేరిన మైనార్టీ నేత. -ముల్లా ఖాజా హుసేన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 08

మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ముల్లా ఖాజా హుసేన్ వైఎస్సార్సీపీ నే త గన్నీ కరీం ఆద్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి,మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, సమక్ష్యంలో టీడీపీని వీడి వైసీపీలో చేరాడు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ బీజేపీతో పొత్తులు పెట్టుకోవడంతో పార్టీని వీడటం జరిగిందని ముల్లా ఖాజా హుసేన్ పేర్కొన్నారు. వైసీపీ విజయానికి తనవంతుగా కృషిచేస్తానని తెలిపారు. పార్టీలో చేరడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో వైసీపీలో క్రియాశీలకంగా ఉంటూ మైనార్టీల అభివృ ద్ధికి కృషిచేస్తానని తెలిపారు. పార్టీలో చేరిన ముల్లా ఖాజా హుసేన్ను ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ.... ముస్లిం మైనార్టీలకు విఘాతం కలిగించే సీఏఏ, ఎన్ఆర్సీ అమలుపై వైఎస్సార్సీపీ అధ్యక్షుడు స్పష్టమైన వైఖరిని తెలియజేయడం జరిగిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ లు వైఎస్సార్సీపీ ప్రభుత్వం సీఏఏ, ఎన్ఆర్సీని అమలు చేయమని జగనన్న తేల్చిచెప్పారని పేర్కొన్నారు. ముస్లింలకు పూర్తి భద్రత, స్వేచ్ఛ ఉంటుందని, బీజేపీ పార్టీతో పొత్తులో ఉన్న టీడీపీ తన వైఖరి మైనార్టీలకు ఆందోళన కలిగిస్తుందన్నారు. వైఎస్సార్సీపీలో అందరికి సమాన అవకాశాలను కల్పించడం జరుగుతుందని, మరోసారి వైఎస్సార్సీపీ



విజయానికి మైనార్టీలు కృషిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గన్ని కరీం, షోహెల్ రానా,మహబూబ్ బాషా,పాల్గొన్నారు.

# నంద్యాలను రాష్ట్రంలో నెంబర్ వన్ గా అభివృద్ధి చేస్తా.!

## -వెంకటేశ్వరపురం ప్రజాగళం సభలో ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 08:ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇస్తూ కూటమి మేనిఫెస్టోను టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు విడుదల చేశారని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక వెంకటేశ్వరపురం నందు టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ జ్వాల తిరుమలేష్ , శ్రీనివాస్ చౌదరి , శ్రీకాంత్ , సురేష్ , శ్రీనివాసులు , కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్సిపి ఐదు సంవత్సరాలలో ప్రజలకు చేసింది ఏమీ లేదని చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు మేనిఫెస్టోలో పొందు పరచడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తక్షణమే మొదటి సంతకం మెగా డీఎస్సీపై పెడతానన్నాడు అలాగే భూ హక్కు చట్టం రద్దు , వృద్ధాప్య పెన్షన్ రూ.4000, 50 సంవత్సరాలకే , దివ్యాంగుల పెన్షన్ రూ.6000 ,18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500 , ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచితం,, యువతకు 20 లక్షల ఉద్యోగాలు , రూ.3000 నిరుద్యోగ భృతి , తల్లి వందనం ఏడాదికి ఒక్కో బిడ్డకి రూ.15000 , మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీ , ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి , వలంటీర్లకు గౌరవ వేతనం నెలకు రూ.10,000 , ఉచిత ఇసుక , అన్నా క్యాంటీన్లు , ప్రతి ఇంటికి ఉచిత ట్యాప్ కనెక్షన్ , బీసీ రక్షణ చట్టం , పూర్ టూ రిచ్ పథకం , చేనేతకు 200 యూనిట్లు, మరమగ్గాలుంటే 500యూనిట్ల



విద్యుత్ ఫ్రీ , కరెంటు చార్జీలు పెంచం , బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ , పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం , పేదలకు నాణ్యమైన ఇంటి నిర్మాణం , పెళ్లి కానుక రూ.1,00,000/- , విదేశీ విద్య పథకం , పండుగ కానుకలు... లాంటి ఎన్నో పథకాలను చంద్రబాబు నాయుడు అధికారంలో వస్తేనే ఇస్తామన్నారని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతం.

**-16,287 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఉద్యోగులు (95.2శాతం).**

**-3వ రోజు పోలింగ్ ముగిసే సమయానికి 3,647 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న సిబ్బంది.**

**-కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు.**



ఆంధ్రప్రగతి నంద్యాల, మే 08:జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో 16,287 మంది అత్యవసర సర్వీసులకు చెందిన ఉద్యోగులు, ఇతర విభాగాలకు సంబంధించిన సిబ్బంది, ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు (95.2 శాతం) కలెక్టర్ తెలిపారు. మూడవ రోజైన బుధవారం నాడు 3,647 మంది అత్యవసర, ఇతర విభాగాలకు చెందిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నారు.మూడవ రోజైన బుధవారం నాడు ఆళ్లగడ్డ నియోజకవర్గం లో 538 మంది ఓటర్లు, శ్రీశైలంలో 655, నందికొట్కూరులో 614, డోన్ లో 511, నంద్యాలలో 824, బనగానపల్లెలో 505 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఇంకనూ మిగిలి ఉన్న ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది, ప్రధానమంత్రి పర్యటనలో ఉన్న పోలీస్ సిబ్బందికి గురువారం కూడా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు కలెక్టర్ ఆప్రకటనలో తెలిపారు.

# స్వీప్ కార్యక్రమంలో టోపీలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 08:

బాధ్యత గల పౌరులుగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఆయన ఛాంబర్ లో స్వీప్ యాక్టివిటీ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై టోపీలను ఆవిష్కరించారు. ప్రజాస్వామ్యపద్ధతిలో జరుగుతున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని, తమకు నచ్చిన వారికి ఓటు వేసి జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. 18 ఏళ్లు దాటిన ప్రతీ పౌరునికి మన రాజ్యాంగం ఓటుహక్కు కల్పించిందని.... ఈ మేరకు జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు వివిధ రూపాల్లో స్వీప్ యాక్టివిటీస్ ద్వారా అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## నంద్యాలలో టిడిపి జెండా ఎగరడం ఖాయం



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 08: ఎన్నికల ప్రచారంలో నంద్యాల మండలం వెంకటేస్వరపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,మాజీ శాసనసభ్యుడు భూమా బ్రహ్మనందరెడ్డి సార్వర్థిక ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్ మరియు పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి గెలుపే లక్ష్యంగా నంద్యాల మండలం వెంకటేశ్వరపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది. నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో వాటి ఉపయోగాల గురించి ప్రజలకి వివరించి ప్రచారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,మాజీ శాసనసభ్యుడు భూమా బ్రహ్మనంద రెడ్డి ఈ కార్యక్రమం లో వేంకటేశ్వరపురం గ్రామ టీడీపీ నాయకులు జ్వాలా తిరుమలేశు,శ్రీనివాసులు, అయ్యప్ శ్రీకాంత్,నాగేంద్ర,హుస్సేన్ వలి,శ్రీనివాసు చౌదరి, పైరెడ్డి శివ మోహన్ రెడ్డి, పై రెడ్డి శ్రీనివాస రెడ్డి,లోకేష్ రెడ్డి,మరియు గ్రామ ముఖ్య నాయకులు కౌన్సిలర్ మాబు వలి,జె వి మనోహర్ రెడ్డి,జయసింహ రెడ్డి,విశ్వేశ్వర రెడ్డి,కామ చైతన్య రెడ్డి,బొగేశ్వర రెడ్డి,ప్రసాద్ రెడ్డి,రామకృష్ణ చౌదరి,దేవనగర్ వెంకటేశ్వర్లు,షేక్ కమాల్,మధుమోహన్,గుండి చెన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి కే మా ఊరి మద్దతు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 08:నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి డా. బైరెడ్డి శబరి కే మా గ్రామం మద్దతు అని బనగానపల్లె మండలం చెరువుపల్లె గ్రామ సర్పంచ్ షేక్ షావలి అన్నారు.బుధవారం నంద్యాల టీడీపీ ఎం పి అభ్యర్థి డా. బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో చెరువుపల్లె గ్రామస్తులు బైరెడ్డి శబరితో సమావేశం అయ్యారు.

ఈ సందర్బంగా శబరి మాట్లాడుతూ చెరువుపల్లి నుంచి సొంత వాహనాల్లో నంద్యాలకు వచ్చి తనకు మద్దతు ప్రకటించిన గ్రామ సర్పంచ్ షేక్ షావలితో పాటు గ్రామ పెద్దలకు ధన్యవాదములు చెప్పారు.

కేంద్రం నుంచి నేరుగా గ్రామ సర్పంచ్ అకౌంట్ కు నిధులు వచ్చేవని, రాష్ట్రంలో జగన్ నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం సర్పంచ్ నిధులు కూడా జగన్ పథకాలకు మళ్లించి గ్రామభివృద్ధి కుంటుపడేలా చేశారన్నారు. గ్రామాలకు నిధులు తెచ్చి అభివృద్ధి చేసే బాధ్యత టీడీపీ ప్రభుత్వం తీసుకుంటుందని, చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకునేందుకు కలిసికట్టుగా ఈ ఐదు రోజులు పనిచేయాలని వారికీ సూచించారు. గ్రామ పెద్దలు సాకే చంద్రుడు, రాజమ్మగారి పెద్దబాషా, గొల్ల వెంకటసుబ్బయ్య, చిన్నస్వామి, ఆదిరెడ్డి, సాయిబాబా తదితరులు బైరెడ్డి శబరితో సమావేశమైయ్యారు.

## 750 ఎకరాల లో అరటిపంట నష్టం



ఆంధ్ర ప్రగతి మహానంది మే 08: మంగళవారం రాత్రి వీచినా పెనుగాలుల వర్షానికి 750 ఎకరాల్లో అరటి పంట కు నష్టం జరిగినట్లు మహానంది మండలం ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్ బుధవారం పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అరటి రైతుల పంట పొలాల్లో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేశామని తెలిపారు. పూర్తిగా నివేదికను తయారుచేసి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు.

# నంద్యాల అభివృద్ధిని మరిచిన వైకాపా టిడిపి అభ్యర్థులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 08:
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి గోపవరం గోకుల కృష్ణారెడ్డి కి ఓటు వేసి గెలిపించాలి అని నూనెపల్లి ప్రాంతంలో ప్రచారం చేయడం జరిగింది.నంద్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. నంద్యాల పట్టణానికి నంద్యాల నియోజకవర్గానికి అభివృద్ధి కాకుండా అడ్డుపడిన కుటుంబాలు ఎమ్మెల్యే శిల్ప కుటుంబం , ఎన్ఎండి ఫరూక్ కుటుంబం గతంలో రెండు కుటుంబాల నుంచి ఎమ్మెల్యేలుగా పదవులు అనుభవించి రాష్ట్రస్థాయిలో మంత్రులుగా ఉండి కూడా ఏ ఒక చిన్న అభివృద్ధిని కూడా నంద్యాల నియోజకవర్గంలో నోచుకోలేదంటే అది ఆ రెండు కుటుంబాల పాపమే అని చెప్పి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఇద్దరు కూడా నంద్యాల ను అభివృద్ధి పరచాలంటే ఎన్నో అవకాశాలు ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు వీళ్లకు వచ్చిన కూడా నంద్యాల ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయారు వీరికి అవగాహన రాహిత్యం వీరీ వ్యాపారాలే తప్పుతే ప్రజలకు సంబంధించిన వ్యవస్థలను డెవలప్ చేయాలి ప్రజల జీవన విధానం మెరుగుపడాలి, అనే ఆలోచన ఈ ఇద్దరికీ లేదు అందుకే కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి కాంగ్రెస్ పార్టీ అన్ని అభివృద్ధి పనులు చేసి చూపిస్తుంది కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థిగా గోకుల్ కృష్ణారెడ్డి నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా లక్ష్మీ నరసింహ యాదవ్ ను గెలిపించి నంద్యాల ప్రాంతానికి అభివృద్ధికి పునాది వేద్దాం అని చెప్పి తెలియజేస్తూ,

విలేకరుల సమావేశం అనంతరం ఎమ్మెల్యేను ఎంపీని గెలిపించాలి అని నూనె పల్లె ప్రాంతంలో ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచారంలో ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తుంది కాంగ్రెస్ పార్టీ మాత్రమే లౌకికవాదాన్ని కాపాడగలుగుతుంది. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో అధికారం చేపట్టడం ఎంతో అవసరం ఉందని వివిధ వర్గాలకు సంబంధించిన వారు కోరుతున్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య , క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు పాస్టర్ పాల్ రాజు, మైనారిటీ సీనియర్ నాయకుడు అహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## మూడుముక్కల పార్టీకి రోజులు దగ్గరపడ్డాయి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 08:
కూటమి పార్టీల జతకట్టినా, కుట్రలు కుతంత్రాలు చేసినా...రానున్న ఎన్నికల్లో జగనన్న చరిత్ర సృష్టిస్తాడని నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల మున్సిపాలిటీ పరిదిలోని 41వ వార్డులో కౌన్సిలర్ పున్నా రాజేశ్వరి, రెండవ పట్టణ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ పున్నా శేషయ్య ఆద్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి కుమారుడు పోచా జనార్థన్ రెడ్డి, ఆర్జీఎం విద్యాసంస్థల చైర్మన్ మిద్దె శివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందరికి వివరిస్తూ ఎన్నికల కరపత్రాలను అందజేశారు. ప్రచారంలో పెద్ద ఎత్తున ప్రజలు తరలిపచ్చి ఘన స్వాగతం పలికారు. గజమాలలతో, పూలమాలతో హారతులతో అపూర్వ స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... దేశరాజకీయాల్లో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించిన నాయకుడు జగనన్న మరోసారి చరిత్రను సృష్టిస్తాడని పేర్కొన్నారు. కూటమి పార్టీలు జతకట్టినా కూకటివేళ్లతో పెకలించే సత్తా వైఎస్సార్సీపీకి ఉందని, ప్రజలే మా అందరి ధైర్యం, నమ్మకం, దేవుని దీవెనలు, ప్రజలందరికి ఆశిస్సులు తమపై ఉన్నాయని రాష్ట్రంలో, నంద్యాలలో వైఎస్సార్సీపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి చేశాము కాబట్టే ప్రజల్లో ఉన్నామని, ప్రజల వద్దకు వెళ్లి ధైర్యంగా ఓటు వేయాలని కోరుతున్నామన్నారు. మంచి చేశామని, ఇంతకు మించిన మంచి కార్యక్రమాలను భవిషత్తులో చేపట్టేందుకు మరోసారి ఓట్లను వేసి వేయించి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డికి బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.... పాల్గొన్నారు.

## రాజమండ్రి ప్రజాగళం సభలో మోదీ

రాజమండ్రి, మే ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో అన్ని రాజకీయ పార్టీలు తమ ప్రచార జోరును పెంచాయి. ఏపీలో గెలుపే లక్ష్యంగా కూటమి నేతలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి.ఇందులో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఆంధ్రాకు వచ్చారు. రాజమండ్రిలో టీడీపీ, జనసేన, బీజేపీ సంయుక్తంగా నిర్వహించిన ప్రజాగళం సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. వేదికపై వచ్చిన ప్రధానికి ముందుగా బీజేపీ ముఖ్యనేతలు, టీడీపీ నేత నారా లోకేష్ శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా ప్రధానికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదికపై ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది.వేదికపై వచ్చిన ప్రధానికి జనసేనాని శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం మోదీ కాళ్లకు పవన్ నమస్కరించబోగా అందుకు ఆయన వద్దని నిరాకరించారు. కాళ్లకు నమస్కారం పెట్టవద్దని జనసేనానికి చెబుతూ పవన్‌ను ప్రధాని ఆలింగనం చేసుకున్నారు. అయితే ఈ సీన్ చూసిన ఇరు పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎన్నికల డ్రామాలొద్దు రైతుబంధు వేయండి

హైదరాబాద్ : అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతలుకు నష్టపరిహారం తోపాటు రైతు బంధు డబ్బులు వెంటనే వేయాలని సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రా వును మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాక ర్‌రావ డిమాండ్ చేశారు .సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం గుడికుంట తండా, హరిజన కాలనీల్లో పంట నష్టపోయిన మామిడి పంటలు సందర్శించారు.పిడుగు పాటుకు గుర్రె అరూరి రమేశ్‌కు చెందిన 10గొర్రెలు మృతి చెందడడంతో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. రైతులపై ప్రేమ ఉంటే తక్షణమే తుమ్మల నాగేశ్వర్‌రావు రైతుబంధు వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. రైతాంగానికి పంట నష్ట పరిహారం, రైతుబంధు డబ్బులు వేస్తే బీఆర్ఎస్ పక్షాన అడ్డుకోమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకోవాలని సూచించారు.సీఎం రేవంత్‌రెడ్డివి ఓట్ల రాజకీయాలు తప్పా రైతులపై ప్రేమ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగమయ్యారని ఆరోపించారు. సాగు నీరు లేక పంటలు ఎండిపోయాయని ధ్వజమెత్తారు. అకాల వర్షంతో రైతులు పంటలు నష్టపోయారని చెప్పారు. అకాల వర్షానికి దెబ్బతిన్న వరి మామిడి పంటలకు ఎకరానికి రూ. 15వేల ఆర్థిక సాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి రూ. 10వేలు

## ప్రజలకు మంచి చేసిన వైపీపీకి పట్టం కట్టండి...

### -నాగిని రవిసింగారెడ్డి, శిల్పా రెడ్డి, ధరణి రెడ్డి, భాచం హరిత.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 08: అడుగడుగున పేద ప్రజలకు మంచి చేస్తున్న జగనన్నకు అడ్డుపడుగున్న చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి ప్రజలు చెప్పాలని అలాగే ప్రజలకు మంచి చేసిన వైసీపీకి గెలిపించి పట్టం కట్టాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నాగిని రవి సింగారెడ్డి, సోదరి శిల్పారెడ్డి, ధరణి రెడ్డి పిలుపు నిచ్చారు. పట్టణంలోని 37ప వార్డు నందమూరినగర్, సంజీవనగర్ ప్రాంతాలలో కౌన్సిలర్ షేక్ సంజీద, వార్డు ఇన్చార్జి యూసఫ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో వైసీపీని అభిమానించే కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు ఎదురుగా వచ్చి స్వాగతం పలుకుతూ అడుగులు వేశారు. పూలమాలతో, హారతులతో స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రజలకు జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమం, ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలను, అలాగే ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి హయాంలో నంద్యాలకు చేసిన అభివృద్ధి, సేవాకార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికల కరపత్రాలను



అందజేశారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి, శిల్పా రెడ్డి, ధరణి రెడ్డి మాట్లాడుతూ... పేదల సంక్షేమానికి, ఆర్థిక స్వాతంత్యానికి, సామాజిక సమానత్వానికి అభివృద్ధికి పాటుపడుతున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న మంచికి అడ్డుపడుతున్న చంద్రబాబుకు ఎన్నికల్లో తగిన బుద్ధి ప్రజలు చెప్పాలని పేర్కొన్నారు. వైసీసీపీ ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయాలంటే మరోసారి రాష్ట్రంలో వైఎస్సార్సీపీని గెలిపించాలని, అలాగే నంద్యాలలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అఖండ మెజారిటీతో ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో ప్యాన్ గుర్తు పై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో37 వార్డ్ వైసిపి నాయకులు ,మాలి,కరాటే బాషా, దీపక్,లింగమయ్య, చెన్నయ్య,రాజేష్, ఇమ్రాన్,షారుఖ్,పక్కీర్ షా, జాబిద్, నవాజ్,చందు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవం

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 08: నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల అధ్యక్షతన అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవం మానవత్వాన్ని సజీవంగా ఉంచడం అనే థీమ్ తో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రసాద్ రావు, ఏ డి ఎం ఓ డాక్టర్ శిరీష, నంద్యాల ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ వసుధ రాణి, నంద్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావినూతల దుర్గ ప్రసాద్, రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ మారుతి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, మద్దిలేటి, తెలకపల్లి చైతన్య , డిఎఫ్ఓ రాజు నాయక్ ,ఉపాధ్యాయులు ఆంజనేయులు నూర్ భాషా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు.

మాత శిశు సంరక్షణ వార్డులో తల్లుల సౌకర్యార్థం గ్రీన్ మ్యాట్ ను ఏర్పాటు చేయడం, అలాగే వార్డులో రోగులందరికీ 2రకాల పండ్లు, బెడ్లు,మజ్జిగ పంపిణీ చేయడం, వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బంది పడకుండా వేసవి విడిది కేంద్రము మరియు చలివేంద్రం కూడా ప్రారంభించారు.

అలాగే వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్యశాఖ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రభుత్వ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ.. మేము తెలియజేసిన వెంటనే మహిళా వార్డులో గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేసినందుకు అలాగే వేసవి విడిది కేంద్రం చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు రెడ్ క్రాస్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని భవిష్యత్తులో రెడ్ క్రాస్ వారు ఏర్పాటు చేసే కార్యక్రమాలకు మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.

ఐఎంఈ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ రాణి రెడ్ క్రాస్ వారు భవిష్యత్తులో ఏర్పాటు చేయబోయే వైద్య శిబిరాలకు, చెట్లు నాటే కార్యక్రమాలకు ఆధ్వర్యంలో తప్పనిసరిగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు

అలాగే బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావినూతల దుర్గాప్రసాద్ రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు హెన్రీ డ్యూనంట్ జన్మదినం సందర్భంగా జరుపుకునే అంతర్జాతీయ రెడ్ క్రాస్ వేడుకలను ప్రతి సంవత్సరము ఒక థీమ్ తో జరుపుకోవడం ఆనవాయితీ అని ఈ సంవత్సరం కూడా మానవత్వాన్ని సజీవంగా ఉంచడంఅనే థీమ్ ద్వారా జరుపుతున్నారని, ఈ సంవత్సరం రెడ్ క్రాస్ ప్రధాన లక్ష్యాలు శాంతి, ఆరోగ్యము, అందరికీ గౌరవం అనేవి అంతర్జాతీయ స్థాయిలో నిర్ణయించడం జరిగిందని తెలిపారు.




రెడ్ క్రాస్ పుట్టుక గురించి తెలియజేస్తూ మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత రెడ్ క్రాస్ శాంతిని పెంపొందించడంలో గణనీయమైన కృషి చేసింది. 1864లో క్రాస్ ప్రారంభమైంది. 157 ఏళ్ల క్రితం 12 దేశాలు ఈ సంస్థను నెలకొల్పాయి. ప్రపంచ యుద్ధాల సమయంలో ఈ సంస్థ సేవలకుగాను మూడుసార్లు నోబెల్ శాంతి బహుమతి వరించింది. యుద్ధ ప్రాంతంలో గాయపడిన సైనికుల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి జెనీవాలోని హెూటల్‌లో 12 దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిని మొదటి జెనీవా సమావేశం అంటారు.1934లో టోక్యోలో జరిగిన 15వ అంతర్జాతీయ సదస్సులో యుద్ధ సమయంలో గాయపడిన సైనికులను రక్షించేందుకు అవసరమైన సూచనలతో రెడ్‌క్రాస్ ట్రూస్ నివేదికను సమర్పించారు. ఈ ప్రతిపాదన తర్వాత 1946లో రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో అమలులోకి వచ్చింది. 1948లో రెడ్‌క్రాస్ సొసైటీల లీగ్ గవర్నర్స్ బోర్డు రెడ్‌క్రాస్, ఇంటర్నేషనల్ కమిటీ స్థాపకుడు హెన్రీ డ్యునాంట్ జన్మదినం రోజున 'రెడ్ క్రాస్ డే' జరుపుకోవాలని ప్రతిపాదించింది ఐ సి ఆర్. అప్పటి నుంచి ఏటా మే 8న ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.